# కృష్ణ కుచేల

పెండ్యాల నాగాంజనేయులు

తాలూకాఫీసు హెడ్ గుమస్తా శ్రీ ఎ. ఎల్. ఎ. వి. కుచేలరావుగారు కీర్తిశేషు లయ్యారు.

వారి మరణవార్త ఆ ఒక్క తాలూకాఫీసునే కాదు.... ఆ జిల్లాలో వున్న 6 తాలూకాఫీసుల్నీ దుఃఖ సముద్రంలో ముంచ తేలుగాని బాధా తటాకాన్ని దించింది.

వారూ అందరూ - ఎవరి అంతస్తును బట్టివారు... ఎవరి తాహతును బట్టివారు - యథాశక్తిగా తమ బాధను 'అయ్యో పాపం' అనే జాలిని సూచించు పదం ద్వారాను, 'రామ రామ' అనే రామ నామ స్మరణ ద్వారాను, "చ్చు చ్చు చ్చు" అనే ధ్వని ద్వారాను, తీవ్రమైన ఉచ్ఛ్వాస నిశ్వాసాల ద్వారానూ, నీరు కవిన నేత్రాల ద్వారానూ, ధారలు కురిసే కళ్ళ ద్వారాను తమ తమ బాధల్ని వ్యక్తం చేశారు.

అయిదు నిముషాలు పనులాపి, కుచేలరావుగారి ఆత్మశాంతి కోసం మౌనంగా నిలిచారు. సాయంత్రం ఆఫీసు వదిలాక, వారి జ్ఞాపకార్థంగా చెప్పుకునే కొందరు తలంటి స్నానం చేశారు. ప్రియ శిష్యులుగా ప్రకటించుకునే మరికొందరు ముఖ క్షౌరం కూడా పాటించారు.

కుచేలరావుగారు దాదాపు మూడు దశాబ్దాల కాలం హెడ్-గుమస్తా గద్దె మీద నిరాటంకంగా కూర్చున్నారు. కలెక్టరాఫీసులో, మూడు డిప్యూటీ కలెక్టరాఫీసుల్లో 16 తాలూకాఫీసుల్లో పనీ వారికి కరతలామలకమే!

ఎక్కడుంటే అక్కడే.... తన కన్న పెద్ద సింహాసనం మీద కూర్చున్న వారికి తల్లో నాలుకగాను, కుడి భుజంగాను, ఉంటూ, చిన్న గద్దెల మీద కూర్చున్న వారికి గురువుగాను. కవచంగానూ ఉంటూ వుండేవారు.

ఏ కాగితానికి వినయంగా సమాధాన మివ్వాలో, ఏ కాగితానికి దూకుడు సమాధానమో. అర్జంటుగా చూడవలసిన కాగిత మేమిటో, తొక్కిపెట్టే కాగితాలేమిటో, ఇన్నింటికి కట్టగట్టుకెళ్ళి గుట్టుగా చింపేసి పరశురామ ప్రీతి చెయ్యవలసిన వేమిటో - అసలు రెవిన్యూ వర్కు చాలా సులభంగా, చాక చక్యంగా చేయడానికి తగిన మార్గాలేమిటో తమ శిష్యపరమాణువులకు శ్రద్ధగా బోధించేవారు. అంతే గాదు. ఏ కాగితానికి ఎంతమాత్రమే బహుమతిగా (లంచం అంటే వారికి మంట) స్వీకరించాలో కూడా వారే నేర్పారు.

ఈ విద్య యథాశక్తి ప్రతివాడు అభ్యసించడంవల్ల సాయంత్ర మయేసరికి జేబులో అంతో ఇంతో ఉబ్బిపోయేవి.... ముఖాలు ఆనందంతో కరడుగట్టేవి.... ఒకటో తారీఖు ఎప్పుడొస్తుందా ? అని ఎదురు చూసే దౌర్భాగ్యం గాని, సెలవు పెట్టాలనే నీచబుద్ధిగాని మరీ అనివార్య పరిస్థితులైతే తప్ప ఏ ఒక్కడికీ పుట్ట లేదు. మరి బాధపడరూ?.... పైగా—

శ్రీ కుచేలరావుగారు కుటుంబ నియంత్రణోద్యమానికి బద్ధవైఖరి! ఆ కారణంగా ఏడుగురు ఆడపిల్లలకు, ఐదుగురు మొగపిల్లలకు తండ్రి అయి, తమ'కుచేల' నామధేయాన్ని సార్థకం చేసుకో గలిగారు. బ్రతికున్నంత కాలమూ వేణ్ణీలకు (బహుమతులు) చన్నీళ్ళు (జీతపురాళ్ళు) సాయం చేసుకుంటూ అడపా దడపా అప్పులు చేసుకుంటూ తమ సంసార సాగరాన్ని యీదుతుండేవారు. ఆయన రిటైర్ కావడానికి మరో సంవత్సరం మాత్రమే వుండగా, పెద్ద కుర్రవాడు చంద్రం స్కూలుఫైనల్ ప్యాసయ్యి సర్వీసు కమీషన్ కూడా గట్టెక్కి, తన తండ్రిగారు పనిచేసే తాలూకాఫీలోనే గుమస్తాగా అవతరించాడు. ఆయన అతణ్ణి ప్రియశిష్యుడైన కృష్ణమూర్తి పాదాల దగ్గర పడేసి రెవిన్యూ ఓనమాలు దిద్దించాడు ఓనమాలు 'ఆ ఆ' లు పూర్తయి 'క ఖ గ ఘ' అంటుండగానే కుచేలరావుగారు గుండె పోటుతో హఠాత్తుగా హరీమన్నారు. యింట్లో ఉన్న కొద్ది డబ్బుతోనూ, చుట్టుపక్కలవారి దయా ధర్మాలతోనూ 12 రోజులూ వెళ్ళమారాయి.

గుట్టుగాజరిగే సంసారం ఒక్కసారిగా ఆరుబయట పడేస్థితి. చంద్రం చూస్తే ముక్కుపచ్చ లారనివాడు అసలే ఆరంభ జీతం-ఇత్తున్నర.... బహుమతుల క్లాసులో యింకా ప్రవేశించనేలేదు. ఇహ ఆసంసారం జరిగేదెలా ?

కుచేలరావుగారు కాలం చేయడానికి ముందురోజే ఆయన ప్రియ శిష్యుడైన కృష్ణమూర్తి తన తల్లిగారితో కాశీయాత్ర కెళ్ళాడు. తిరిగొచ్చేసరికి రెండు వారాలయింది. ఊళ్ళోకి రాగానే ఈ దుర్వార్త! మనిషి నిలువునా క్రుంగి పోయాడు. ప్రశాంతంగా ఉన్న మనసు కకావికలమైంది.. నిముషాలమీద అన్నాహారాలంటే ఏవగింపు పుట్టింది.

కృష్ణమూర్తి ఊళ్ళోకొచ్చాడని తెలియగానే చంద్రం పరుగెత్తుకొన్చి 'నా బ్రతుకన్యాయమైపోయింది గురూ!'' అంటూ గొల్లుమంటే—

"వా బ్రతుకు కన్యాయ మైపో యింది గురూ" అంటూ మరింత గొల్లుమన్నాడు కృష్ణమూర్తి.

అరగంటయినా ఏడ్పులు ఆగలేదు సరికదా శృతులు పెరిగిపోయి మరింత ఎక్కువయ్యాయి.

చూసి చూసి వీళ్ళిద్దరినీ ఓదార్చడానికి కృష్ణమూర్తి తల్లి నోరు చేసుకొని వచ్చింది. దేవుణ్ణీ, కాలాన్నీ, మృత్యు దేవతనీ, బ్రహ్మదేవుణ్ణీ కుచేలరావుగార్ని బ్రతికించలేకపోయిన డాక్టర్నీ పరి విధాల నిందించి, దూషించి, దుమ్మెత్తి పోస్తేగాని వా రిద్దరూ ఏడ్పులు మాన లేదు.

మర్నాటినుంచి మన స్తిమితం లోపి యిన ఈ గురు శిష్యులిద్దరికీ యాంత్రిక జీవితం ఆరంభమయింది.

ఆఫీసుకు వెళ్ళారు. కాగితాల మీద మనసు నిలబడ్డంలేదు. పైగా పడో వచ్చి చంద్రాన్ని పలకరించి సానుభూతి ప్రకటించడం—అతడు 'మొర్రో' మని ఏడ్వడం—

ఈ ఏడ్పుచూసిన కృష్ణమూర్తి గుం డెలు చెరువ యేలా గుక్కపెట్టి ఏడవడం చంద్రం పడేబాధనుచూసి నిజమే పాపం! ఇకమీద అంతపెద్ద సంసారాన్ని ఇంత చిన్న అర్భకుడు ఈదుకు రావాలంటే" అనికొందరు జాలిపడితే—

కృష్ణమూర్తి బాధనుచూసి "అను మరి! ఆ యొక్క ద్రోణాచార్యుల వారికి ఆ యొక్క అర్జునులవారికీ ఉన్న గురు శిష్య సంబంధం లాటిదాయె ద్రోణుడు మరణిస్తే అర్జునుడు చింతించలేదూ? నిజ మైన గురుభక్తికి ఈ కృష్ణమూర్తే నిదా హరణ అంటూ కొందరు వ్యాఖ్యా నించారు.

ఏది ఏమైనా కుచేలరావుగారి మృతి చంద్రం మనస్సులో కన్నా కృష్ణమూర్తి మనస్సులోనే ఎక్కువగా మసలుతో కలలో గూడా రోజూ ప్రత్యక్ష మవుతూనే వుంది.

కృష్ణమూర్తికి వారంగడి చినా మన శ్శాంతి చిక్కలేదు.

అక్కడికీ తిరపతెళ్ళి గుండు చేయించు కున్నాడు. ఆ దోవనే కాళహస్తీశ్వరుణ్ణి, ఇంకా స్త పైకెళ్ళి కంచికామాక్షినీ కూడా దర్శనం చేసుకొచ్చాడు. ఫలి తం చిక్కలేదు.



ఊరికి వుత్తరాన్న వున్న అశ్వత్థ వృక్షం క్రింద మూడు రోజులపాటు ఏక బిగిన బుద్ధుడి పోజులో తిష్ఠవేశాడు. నాల్గో రోజు సూర్యోదయ సమయానికి అతని మనస్సులో కూడా సూర్యోదయ మైంది. ముఖంలో వింత తేజస్సు పుట్టి పడింది. నిలువెల్లా ధైర్యమేర్పడింది.

వరం పొందిన రాక్షసుడిలా నడుచు కుంటూ చంద్రం దగ్గరకెళ్ళి వీపుతట్టి ధైర్యంగా ఉండమని సంజ్ఞ చేశాడు.

జిల్లా కలెక్టరువారి క్యాంపు గుమాస్తా అప్పారావు బ్రహ్మయ్య హోటల్లో పెస రట్లు ఉప్మా దంచేసి తింటున్నాడు.

'నమస్కారం సార్' అని వినబడి తలెత్తి చూశాడు.

ఎదురుగుండా కుర్చీలో కృష్ణమూర్తి కూర్చునివున్నాడు. చిరునవ్వుతో.

ప్రశ్నార్థకమైన ముఖంతో ప్రతి నమ స్కారం చేశాడు అప్పారావు,

"నన్ను కృష్ణమూర్తంటారండీ! తాలూకాఫీసులో, గుమాస్తాని" అంటూ పరిచయం చేసుకున్నాడు.

"ఓహో" మామూలుగా అంటూ టిఫినో జోరబడ్డాడు అప్పారావు.

"సార్!....సార్!" అంటూ టిఫిన్ చెయ్యడ్డం పెట్టాడు కృష్ణమూర్తి 'చూడండి!....పెసరట్టు ఈ పక్కనంతా ఎంతనల్లగా మాడిపోయిందో! ఇలాంటివి తింటే ఆరోగ్యాలింకేం బావుంటాయి?.... ఆగండి" అంటూ ఆ ప్లేటుతనే లాగేసి "ఏయ్ సుబ్రమణ్యం" అంటూ ఆ బల్ల తాలూకు సర్వర్ని పిల్చి "ఏమయ్యా! నీకు బుద్ధుందా లేదా? ఇలాటి అట్టేనా వారి కివ్వడం?.... అసలు వారెవ్వరో నీకు తెలుసా." అంటూ దబాయించాడు.

"తెలియదు సార్" అన్నాడు సర్వరు.

"కలెక్టరుగారి క్యాంపు గుమాస్తాగారు! ఏమనుకున్నావో! ఇంకోసారి ఇలాటి తప్పుడు టిఫిన్ పెట్టావంటే మీ అయ్య గారితో చెప్పి డొక్క చింపేయిస్తాడు జాగ్రత్త!....పో....వెళ్ళి నేతిలో దోరగా రెండు పెసరట్లు, వాటిల్లోకి ఉప్మా తీసు కురా....ఊ" అంటూ గద్దించాడు.

సర్వరు "సరే సార్" అంటూ పరు గెత్తాడు.

క్లీనర్నిపిల్చి అప్పారావు తాలూకు ఎంగిలి ప్లేటు ఎత్తి వెయ్యమని చెప్పేశాడు.

అప్పారావు కృష్ణమూర్తికి హోటల్లో గల పలుకుబడికి ఆశ్చర్యపోయాడు. తనకామాత్రం నోరు లేనందుకు సిగ్గు పడ్డాడు.

తలొంచుకుని "ఏమిటో సార్!....మా ఆడాళ్ళు ఊళ్లో లేరు ఇంకా పదిరోజుల్దాకా రారు. నాకు గుప్పెడు గింజలు కూడా సాగించడం చేతకాదు. అందువల్ల టిఫిన్‌కీ భోజనానికీ హోటల్ని నమ్ముకోక తప్పడం లేదు. ఏదో వాళ్లు పెట్టిందే ప్రసాదంగా తింటున్నాను" అన్నాడు.

"మీ కభ్యంతరం లేకపోతే చిన్న సలహా చెప్తాను" అన్నాడు కృష్ణమూర్తి.

"చెప్పండి! తప్పక వింటాను" అన్నా డప్పారావు.

"ఏంలేదు. మీరు రోజూ వుదయం 6½గంటలకే యీహోటలుకు దయచేయండి నేనూ రెడీగా వుంటాను. మనకావలసిన పదార్థాలు శుచిగా, రుచిగా, ఆరోగ్య వం తంగా, పుష్టికరంగా వుండేలా చేయించుకు తిందాం. ఆ బాధ్యతనాది."

"ఓ! అల్లాగేనండీ! చా థాంక్స్"
అన్నా డప్పారావు.

"ఇహ భోజనమంటా ? ....మరో విధంగా భావించక మా ంట్లో భోం చెయ్యండి! నా మాట కెదు చెప్తే నన్ను వండుకు తిన్నంత ఒట్టే! సేపి అప్పారావు ఇరుకులో పెట్టేశాడు ృష్ణమూర్తి.

సిగ్గుతో పెళ్ళికూతుర్లా ొంచుకుని 'ఇంత మాటన్నాక నేనే మాట్లాడగల్నా చెప్పండి" అన్నాడు అప్పారావు.

"వెరీగుడ్ సర్"! అని కృష్ణమూర్తి అంటుండగానే అర్డ రిచ్చి పదార్థాలు టేబుల్ మీద సిద్ధమయ్యాయి.

స్పెషల్ కాపీతో ఆ ట టిఫిను ముగించారు.

బిల్లు కృష్ణమూర్తి చేజిక్కించుకున్నాడు. ఒప్పందాల ప్రకా ం నడుచుకుంటూ వారం తిరక్కముం ఏకవచన ప్రయోగం చేసుకుంటూ భు ంమీదచేయి వేసుకుని నడవడం, ఒకే కిలు మీద ఇద్దరెక్కి సినిమాల కెళ్ళడం ాటి పన్లు మొదలెట్టారు.


ఒకనాడు పొద్దున్నే అప్పా ావు కలెక్టరుగారి బంగళాలోకి అడు ట్టానే కలెక్టరు ఆరోగ్యస్వామి ఐ.ఎ. స్. గారు, వారు సతీమణి సింగారం మ్.ఎస్‌సి. గారు తలలు పట్టుకుని బెం ్డ ముఖాలతో కూర్చుని వుండడం చూశాడు. కారణమేమిటో తెలియ లే . వారినా మూడ్‌లో పలకరించవచ్చో ? రెండు నిముషాలాగి- ధైర్యం చేసి.

"గుడ్ మార్నింగ్ సార్, అంటూ విష్ చేశాడు.

"వెరీ గుడ్ మార్నింగ్ రాయ్యా అప్పారావు" అంటూ ఆ ్వానించారు కలెక్టరుగారు,

అప్పారావు లోపలి వచ్చా

"ఐయ్యా! యిక్కడా నల్ల మిళవంటి వాండు ఎవుడైనా ఠిక్కునా?' అన్నారు




కలెక్టరుగారు.

"ఎందుకుసార్, మీ వంటవాడు పంచాప కేశయ్యర్ ఉన్నాడుగా?"

"వాండెక్కడా వుండాడండీ! నేటికిదా వాడి యప్పకేమో నిండా సీరియస్ అని వైరొచ్చుంచే తంజావూరికీ పోయుంటాడు, ఎప్పుడొచ్చునో ఏమో! అధిదా కష్టం!" అంటూ అందుకుంది సింగారం బాధగా.

"చ్చొ చ్చొ చ్చొ! అలాగయితే కష్టమే!" ఈ వూళ్ళో ఎలాగయినా మీ వంటలు చేసేవాళ్ళు దొరకడం చాలా కష్టమేనండి" అన్నాడప్పారావు.

"కొంచెం ప్రైచేని చూడుమీ! కాస్త సాదం చేసి, సాంబారు, రసం, సేస్తే పాలు! పొరియలూ, కూట్టూ లేదంటే కూడా పరవాలేదు" అంధి సింగారం.

'అమ్మా, నేనొక్క మాట చెప్తాను వింటారా?" అన్నాడప్పారావు చేతులు నలుపుకుంటూ.

"ఏమదీ?" అంది సింగారం.


"మీ రెప్పుడన్నా ఆంధ్రుల వంట రుచి చూశారా?"

"అయ్యయ్యయ్యో! వద్దప్పా.... ఒకే కారమని సెప్తరు! నాకేమో కారమే పట్టదు" అంది సింగారం కంగారుగా.

వెంటనే కలెక్టరుగా రందుకొని "అదిల్లె సింగారం....కారం రొంబ కొరచ్చలా పోట్టియుం తయారు పణ్ణువాంగ. ప్రమాదమాహ ఇరుక్కుం! ఒరువాట్టి టేస్టు పణ్ణిపారేం! (అది కాదు సింగారం! కారాలు తగ్గించి కూడా తయారు చేస్తారు. చాలా బాగుంటాయి. ఒకసారి రుచి చూడు) అన్నారు సింగారం అధైర్యపడిందిగాని, ఒకపక్క అప్పారావు, మరోపక్క కలెక్టరూ పూనుకుని ఎడా పెడా ధైర్యం వాయించేసరికి, కాస్త దార్లోకి వచ్చి ఒకే ఒక్కపూట రుచి చూద్దాని కొప్పుకుంది.

అప్పారావు తన ఇంట్లోనే తయారు చేయించి వేడి వేడిగ కారియర్ పట్టుకొస్తానని మాటిచ్చి పరుగెత్తాడు.

కృష్ణమూర్తికి విషయం చెప్పి వాళ్ళ ఇంట్లోనే చేయించాడు వంటలు, కృష్ణమూర్తి, అప్పారావు ఆ పదార్థాలని జాగ్రత్తగా రుచి చూచి, కలెక్టరుగారికిగాని, వారి సతీమణికిగాని ఏవింధగానూ బాధ కలి



గించవు అని నిర్ధారణ చేసుకున్న తర్వా కారియర్ కెత్తారు.

"ఆంధ్రుల వంట యింత రుచి వుంటుందని నేను కలలో కూడా అనుక లేదు" అని పదే పదే పొగుడ్తూ బో చెయ్య సాగింది సింగారం.

"అవును సింగారం.... ఒక్కొక్క దేశపు వంటల్లో ఒక్కొక్క ప్రత్యేకమైన రుచి వుంటుంది మన ఒక్కరి వంటే బాగుంటుందనుకుంటే ఎలా?" అంటూ భోంచేశారు కలెక్టరుగారు.

భోజనాలయినాక హఠాత్తుగా కలెక్టరు గారికి జ్ఞాపక మొచ్చింది—

అ మర్నాడే క్యాంపుకు బయలుదేర వలసిన రోజని.

"ఏమయ్యా అప్పారావ్: నేటికేమో మీ యాంధ్రా సాపాటు రుచి సూపి పిచ్చి పుట్టించావ్! రేపటికి నువ్వు నాతో క్యాంపుకి రాబోతూ వుంటావ్! మరీ...." అని నీళ్ళు నము ల్తుండగానే అప్పారావందుకొని భళ్ళున నవ్వుతూ—

"అలా వెనకా ముందూ ఆలోచించకుండా చేస్తానా సార్! అమ్మగారి భోజనానికేమీ యిబ్బంది రాదు. మా మావయ్య కొడుకు కృష్ణమూర్తనీ ఇక్కడే, మన తాలూకాఫీసులోనే గుమాస్తాగా వుంటున్నాడు. వాడూ నేనూ ప్రాణానికి ప్రాణం అన్న మాట! ఇద్దరం కలిసే ఉంటున్నాం లెండి! రేపట్నుంచీ వాడే తీసుకొస్తాడు.... సరేనా?" అన్నాడు.

"ఏమోనప్పా! నా సాపాటు బాధ్యత నీది" అంది సింగారం.

ప్రోగ్రాం ప్రకారం కలెక్టరుగారి క్యాంపు వెళ్ళారు.

కృష్ణమూర్తికి కలెక్టరు బంగళాకి కారుయర్ మోసుకెళ్ళే మహావకాశం లభిం

చించి. ఆ రోజు సింగారం ఎంత తృప్తిగా భోంచేసింది.

రోజు రోజుకీ పదార్థాల ప్రమాణం పెరగడంవల్ల, తిండి ప్రమాణం కూడా పెరిగి 'భుక్తాయాసం' అనబడే మత్తు కూడా పెరగసాగింది,

ఓ రోజున భోంచేసి, అరమోడ్పు కన్నులతో వచ్చి సోఫాలో కూలబడి—

"ఏండీ మూర్తిగారూ.... నేను.... మీ కారియరంతా భోంచేసుకుంటానండీ! పదార్థాలు ఎంతా ప్రమాదం....నేను కేమో ఎంతా విషా ఎక్కనాది. మీ ఋణం ఎన్నటికీ తీర్చుకోలేమండీ" అంటూ ఎదలెట్టింది సింగారం.

సమయం కోసం ఎదురు చూస్తున్న కృష్ణమూర్తి "ఎందుకు తీర్చుకోలేరమ్మా!" అంటూ తన జేబులో నుంచి ఓ కాగితం తీసి ఆవిడి చేతి కందించాడు

ఇంగ్లీషులో రాసివున్న ఆ కాగితాన్ని అతిక్షణంగా చదివి "ఓ. కే. విషల్ యూ హై బెస్ట్ ఇన్ దిస్ మాటర్" అంటూ సమాధాన మిచ్చింది.

"థాంక్యూ మేడం" అంటూ ఎదుట వర్ద మనస్సుతో కారియర్ సర్దుకున్నాడు కృష్ణమూర్తి.

* * *

కలెక్టరుగారు క్యాంపు నుంచి తిరిగి వచ్చాక, ఓ మంచి ముహూర్తాన కృష్ణమూర్తి యిచ్చిన ఇంగ్లీషు కాగితం భర్త ముందుంచింది సింగారం. వారు రెండు పార్లు క్షణ్ణంగా చదివి సింగారం వంక చూసి, కనుబొమ్మలెగరేశారు. "ఐ విష్ యూ హై బెస్టు ఇన్ దిస్ మాటర్", అని ప్రామిస్ చేశాను నేను." అంది సింగారం "మీరు నా మాట వృథా చేయకండి" అని త్వరించేలా.

కలెక్టరుగారు దీక్షగా నిట్టూర్చి "నేను కూడా అంత మాటనాలంటే 72 గంటలు వ్యవధి కావాలి. నేను కొంత సమాచారం సేకరించాలి." అన్నారు కాగితంఇచ్చేస్తూ.

"అలాగే! కాని యీ విషయంలో అశ్రద్ధ చేయకండి" అంది సింగారం.

* * *

ఇది జరిగిన నాల్గోరోజు సాయంత్రం అప్పారావు కృష్ణమూర్తి దగ్గరకు పరుగెత్తుకొచ్చి 'సక్సెస్ గురూ: గ్రాండ్ సక్సెస్" అంటూ ఒక కాగితం అతని చేతిలో పెట్టాడు.

కృష్ణమూర్తి కాగితం విప్పి చదవ సాగాడు.

జిల్లా రెవెన్యూ ఉద్యోగులకు విజ్ఞప్తి

మహాశయులారా !

తాలూకా హెడ్‌గుమాస్తాగా వుంటూ ఇటీవలనే పరమపదించిన కుచేలరావుగారు దాదాపు మీ అందరికీ సుపరిచితులే! తమ ఉద్యోగధర్మాన్ని ఎంత సక్రమంగా నిర్వర్తించారో, పై అధికారుల ఆదరాభిమానాలెలా చూరగొన్నారో చిన్న ఉద్యోగుల భక్తివిశ్వాసాలెలా సంపాయించారో మీకు తెలుసు.

అలాంటివారు తమ పెద్ద సంసారాన్ని అనాథగావేసి వెళ్ళిపోయారు. వారి కుమారుడు చిరంజీవి చంద్రం, తాలూకాఫీసు గుమాస్తాగా రెండునెలల క్రితమే ఉద్యోగంలో ప్రవేశించాడు. అతని సంపాదన వారి కుటుంబానికి వారం రోజులకక్కూడా సరిపోదు. కుచేలరావుగారిపేర వచ్చే ప్రావిడెంటు ఫండు రెండు సంవత్సరాలకూడా అటిరాదు. అందువలన సాటి రెవిన్యూ ఉద్యోగులమైన మనం వారి కుటుంబానికి చేతనైనంత ధనసహాయం చేస్తే బాగుంటుందనీ, అది మన కనీసధర్మమనీ నాకు అనిపిస్తుంది.

"కుచేలరావు కుటుంబ సహాయనిధి" కార్యక్రమం వచ్చేనెలనుంచీ సరిగ్గా 12 నెలలపాటు సాగిస్తే, వారి కుటుంబాన్ని కొంతకాలం ఆదుకో గలిగినవారమవుతాం అంటే....ప్రతినెలా ప్రతి ఉద్యోగి జీతం తీసుకోగానే ఒక్క రూపాయి విరాళంగా ఇవ్వాలన్నమాట, (ఇందులోబలవంతాలూ, మొహమాటాలూ ఏమీ లేవు. ఇష్టమున్నవారూ.కుచేలరావుగారి కుటుంబంమీద సానుభూతి వున్నవారూ మాత్రమే అలాచేస్తే బాగుంటుంది.)

ప్రతినెలా ఈ విరాళాల్ని పోగేసి బ్యాంకులో వేసే బాధ్యత ఆయా ఆపీసర్లు తీసుకుంటే మంచిదని నా అభిప్రాయం, 12 నెలలూ పూర్తికాగానే మన జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ద్వారా పూర్తయిన మెత్తాన్ని కుచేలరావుగారి కుమారుడైన చి॥ చంద్రానికి అందచేయాలని నా సంకల్పం.

నా తొలినెల విరాళం....రు. 25.00

నా భార్య తొలినెల విరాళం....రు. 15.00

ఇట్లు

ఎస్. పి. ఆరోగ్యస్వామి

(జిల్లా కలెక్టరు)

కృష్ణమూర్తి ఒక్కసారి ఎగిరి గంతేసి.

"థాంక్ గాడ్."

"థాంక్ యూ కలెక్టర్."

"థ్యాంక్ యూ మిసెస్ కలెక్టర్."

అండ్

"థాంక్యూ మిస్టర్ అప్పారావు" అని వాగేస్తూ,

"రా గురూ! ఓవల్టీన్ తాగొద్దాం" అప్పారావు ఆహ్వానించాడు.

"నీ డైలాగులో 'ఓవల్టీన్' అనే ముక్క కొట్టేసి మళ్ళీ ఆహ్వానించు గురూ" అంటూ ప్రాథేయపడ్డాడప్పారావు.

"హోర్నీదుంప తెగ. సరే పద" అంటూ దోవతీశాడు కృష్ణమూర్తి.

* * *

చంద్రాన్ని వెంటబెట్టుకుని, ప్రతి రెవెన్యూ డిపార్టుమెంటుకీ వెళ్ళి కలెక్టరుగారి వినతిపత్రం చూపించీ, తనుమాట్లాడీ, అక్కడి ఉద్యోగుల గుండెలు కరిగించాడు కృష్ణమూర్తి. విరాళాలు మాసం మాసం తప్పక చెల్లిస్తామని అందరూ వాగ్దానం చేశారు.

నిజమే! ఎవ్వరూ మాటతప్పలేదు!

ఆ జిల్లా రివెన్యూడిపార్ట్‌మెంట్ ఉద్యోగులు 1086 మంది ద్వారా 12 నెలలు పూర్తయేసరికి రు. 19,698.00 పోగ

యింది—కలెక్టరు వారి వద్దకు చేరింది.

కలెక్టరుగారు వారింటిదగ్గరే చిన్న సమావేశం ఏర్పాటుచేశారు. ము[illegible]రు డిప్యూటీ కలెక్టర్లూ, 16మంది తహశీల్దార్లూ హాజరయ్యారు. వారందరితో సంప్రదించి ఆ మొత్తాన్ని ఏ రోజున చంద్రానికెలా అందజేయవలసిందీ నిర్ణయించారు.

ఆ శుభదినం రానే వచ్చింది. తాలూకా పీసు ఆవరణలో ఆ సాయంత్రం నాల్గు గంటలకు "కుచేలరావు స్మారకసభ" ఏర్పాటైంది. కలెక్టరు ఆరోగ్యస్వామి వారి అధ్యక్షతన:

చాలా తేలిగ్గా జరిపిద్దామనుకున్న సభ మహాసభగామారింది. ఉపన్యాసకులెక్కువైపోయారు.

కీ॥ శే॥ కుచేలరావుగారి గుణగణాల్ని ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ చెడామడా పొగిడేసి, చివరికి 'బ్యారు' మని ఏడుస్తూ సంతాపాన్ని ప్రకటించి, వారి ఆత్మశాంతికోసం భగవంతుణ్ణి ప్రార్థించిన వారు కొందరు—

ఛందస్సులూ, యతులూ చాందసాంగా భావించి, దొరికిన పొగడ్త ముక్కలన్నీ పోగేసి, పద్యంగా విరిచికట్టి, నాటక పద్ధతిలో గొంతు చించుకున్నవారు కొందరు-గేయాలు రాసి ఉరుదుపద్యాల బాణీలో చదివినవారు కొందరూ-సినిమా పాటల ఫణుతుల్లో పాటలు రాసి పాడినవాళ్ళు కొందరూ....ఇవేవీ చాతకాక మాయామాళవ గౌళరాగం ఏడుస్తూ పిడేలందు వాయించినవాడు ఒకడూ....అబ్బబ్బ... సభంతా అట్టహాసంగా తయారయింది....

రాత్రి పదిగంటలయినా సభకు ముగింపు దొరికేలా లేదు కలెక్టరుగారు ధయిర్యంగా లేచి, కాలాతీతమైందనితెలియజేసి, వినతా ఉపన్యాసకులకు, గాయకులకు, గేయకులకు అవకాశమివ్వలేనందుకు చింతించారు. సభాకార్యదర్శి పరుగెత్తుకొచ్చి చిరంజీవి చంద్రానికి, కలెక్టరుగారి సతీమణీ శ్రీమతి పింగారంగారితో విరాళపుచెక్కు నిప్పింప బోతున్నట్టు ప్రకటించారు.

ప్రకటించిన రెండు నిముషాల్లో ఆపని కూడా పూర్తయింది.

చెక్కు స్వీకరించిన చంద్రం పరుగెత్తుకొచ్చి గురువుగారైన కృష్ణమూర్తి కాళ్ళమీదపడి, కృతజ్ఞతా భాష్పాలతో పాదాభిషెకం చేశాడు.

ఆ మర్నాడుదయమే కృష్ణమూర్తి చంద్రాన్ని బ్యాంకుకు తీసికెళ్ళి, అతనిపేర ఒక ఎకౌంటు తెరిపించి, చెక్కును జమ కట్టించాడు. బ్యాంకువారు చంద్రానికి సరికొత్త చెక్కు పుస్తక మిచ్చారు ఇద్దరూ సంతోషంగా బయటి కొచ్చారు.

"వెళ్ళొస్తాను గురువుగారూ! చాలా థాంక్స్" అన్నాడు చంద్రం.

"ఒక్క నిముషముంకు శిష్యా!" అంటూ అతణ్ని ఆపి, తన జేబులోనుంచి కాగితాలు తీసి చేతిలో పెట్టాడు.

అవి కీ॥ శే॥ కుచేలరావుగారు కృష్ణమూర్తికి వ్రాసి యిచ్చిన ప్రామసరీ నోట్లు!

ఒకటి ఐదువందల రూపాయలది—

రెండోది ఆరువందల ఏభై రూపాయలది!

రెండింటిమీదా ఆనాటివరకూ అయిన అసలు ఫాయిదాలు మొత్తం లెక్కకట్ట బడి వుంది,

చంద్రం కళ్ళ వెంట నీరు తిరిగింది. దైన్యంగా కృష్ణమూర్తి వంక చూశాడు. చచ్చినట్లు ఇంత డబ్బూ చెల్లించాల్సిందేనా?'' అన్నట్లు.

పాపం! ధన మహాత్యం:

"అలా చూస్తావేం శిష్యా! రెండు మొత్తాలూ కూడి, ఆ మొత్తానికొక చెక్కు నా పేర రాసియ్యి!'' అన్నాడు కృష్ణ మూర్తి చెయ్యి జాపి.

"మీ గురువుగారి కుటుంబం కోసం ఈ మాత్రం త్యాగం చెయ్యలేరా?'' అని తెగించి అడిగేశాడు చంద్రం.

"అదిమాత్రం నా వల్ల కాదు నాయనా. అసలీ బాకీ మట్టి గొట్టుకు పోతుందనే భయంతోనే ఇంత కథ నడిపించాను. అదే లేకపోతే నీ పేర బ్యాంకులో ఇంత డబ్బు పడేదా? నీ కా మాత్రం విశ్వాసం దదూ? రాయి....రాయి....వా పేర మర్యాదగా చెక్కు రాయ్....ఊఁ'' అంటూ కొంచెం గద్దించాడు కృష్ణమూర్తి.

ఏడుస్తూ చెక్కు రాసిచ్చాడు చంద్రం

---

## కిటుకు

ఒక కుందేలు, సింహం కాఫీ హోటలకు వెళ్ళాయి. కుందేలు సర్వేశ్వరుణ్ణి పిలిచి'' ఒక పెసరట్టుబాగా రోస్ట్ చేసి పట్టుకురా. అల్లంవద్దు. ఉల్లిపాయిలు బాగా వెయ్యి" అని ఆర్డరిచ్చింది.

'సరేనండి. ఆయనకేం తెమ్మంటారు?''అని సింహంకేసిచూపిస్తూ అడిగాడు సర్వరు.

"ఆ యనకేం వద్దులే" అంది కుందేలు.

''ఏం! ఆయనకు ఆకలిగాలేదా?'' అని అడిగాడు సర్వరు.

''ఇదిగో మిస్టర్! ఆయనకు ఆకలిగాఉంటే నేనిక్కడెందుకుంటాను?" అని కుందేలు జవాబిచ్చింది.